శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ముస్సిపల్ పారిశుధ్య కార్మికురాలిపై దాడి



**కావలి, జనవరి 11 ప్రభాతవార్త** కావలి పుల్లారెడ్డినగర్ మున్సిపల్ పారిశుధ్య కార్మికరాలు దావులూరి రమాదేవిపై గురువారం దాడి జరిగింది. ఆమె కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతుంది. ఎఐటియుసి నాయకులు, మున్సిపల్ కార్మిక నేతలు పరామర్శించారు. ఈ సందర్బంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు మాట్లాడారు. స్థానిక కిరాణా దుకాణం నడుపుతున్న వ్యక్తికి పారిశుధ్య కార్మికరాలు 60 రూపాయలు బాకీ పడిందన్నారు. బాకీ చెల్లించమని అడిగి ఆమెపై దాడికి పాల్పడ్డాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడంతో అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మున్సిపల్ కార్మికులపై దాడులు జరగకుండా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సహాయ కార్యదర్శి రవి, మున్సిపల్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు అంకయ్య, కావలి పట్టణ అధ్యక్షులు ఆదినారాయణ, కార్యదర్శి వెంకటేష్ తదితరులు పరామర్శించారు.

## ఆంధ్రప్రదేశ్ మెప్మా పనితీరు దేశంలోనే అగ్రగామి



**నెల్లూరు టౌన్, జనవరి 11, ప్రభాతవార్త** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పనితీరు భారతదేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉందని మెప్మా ఎండీ వి.విజయలక్ష్మీ పేర్కొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాయలసీమ , నెల్లూరు జిల్లాల రీజనల్ స్థాయి రోజు పాటు మెప్మా ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నెల్లూరులోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎండీ విజయలక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెప్మా దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. నెల్లూరు పరిధిలోని మూలపేట బ్రాహ్మణ వీధిలో మెప్మా ప్రారంభించారు. పట్టణ ప్రగతి యూనిట్స్‌లను ప్రారంభించారు. పట్టణ పొదుపు సంఘాల సభ్యులకు జీవనోపాధి కల్పించడంలో మెప్మా ముందజంలో ఉందని అన్ని రంగాలలో దేశంలోనే ప్రభుత్వ సహకారంతో అందరికి ఆదర్శంగా మొదటి స్థానంలో మెప్మా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ డాక్టర్ డి.రవీంద్ర, ఎస్ఎంఎం ఆదినారాయణ, రంగాచారి, పలు జిల్లాల ప్రాజెక్టు డైరక్టర్, స్టేట్ మిషన్ మేనేజర్, సిటీ మిషన్ మేనేజర్‌లు కమ్యూనిటీ ఆర్గనైజర్లు, క్లష్టర్ స్థాయి రిసోర్సు పర్సన్లు పాల్గొన్నారు.

## వెంకటాచలంలో కేంద్ర బృందం పర్యటన



**వెంకటాచలం డిసెంబర్ 14 ప్రభాతవార్త** తుపాన్ కారణంగా వెంకటాచలం మండలంలో జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి గురువారం కేంద్రబృదం వెంకటాచలం చేరుకున్నారు.మండల పరిదిలోని పులతీగలపాడు వద్ద ఉన్న కనుపూరు కాలువ పడిన గండిని కేంద్ర బృదం పరిశీలించారు.నిడిగుంటపాళెంలో జరిన నస్టాన్ని గురించి కేంద్ర బృందానికి అదికారులు వివరించారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు ముఖ్యం

**వెంకటాచలం డిసెంబర్ 14 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు ప్రాణాలు కంటే మరేది ముఖ్యంకాదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవరనదన్‌రెడ్డి పేర్కోన్నారు.మండల పరిదిలోని నిడిగుంటపాళెంకు చెందిన టి,శ్రీహరి తన ఉద్యోగ భాద్యతల్లో భాగంగా 11 కె,వి, విద్యుత్ లైన్ మరమ్మత్తులు చేస్తూ తీవ్రంగా గాయపడ్డారు.ప్రాణాప్రాయ స్దితి నుంచి దేవుని దయతో కోలుకోవడం జరిగింది.ప్రమాద విషయాన్ని అదికారులు గ్రామస్తులు మంత్రి కాకాణి దృష్టికీ తీసుకోని వెళ్లారు.అతని వైద్యానికి అయిన ఖర్చు 16,59,461 రూ,ప్రభుత్వ నుంచి మంజూరు చేయించి కాకాణి చేతులు మీదగా బాదితుడు శ్రీహరికి చెక్కును మంత్రి గురువారం అందజేశారు.దీంతో మంత్రి కాకాణికి విద్యుత్ అదికారులు,శ్రీహరి,కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ప్రత్యేక అబీనందనలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పధకాలపై అవగాహన పెంచండి



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి11,ప్రభాతవార్త** వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ వికాస్ మర్మత్ గురువారం ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఈ నెల 12వ తేదీ శుక్రవారం నగరంలో ప్రచార వాహనం,శిబిరాల ద్వారా అవగాహన క్యాంపులను నిర్వహిస్తున్నారని,ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.స్థానిక విఆర్ కళాశాల మైధానంలో సమీపంలో ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు తరువాత ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణం వద్ద మధ్యాహ్నం 1:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు క్యాంపులను నిర్వహించనున్నట్లు కమిషనర్ వివరించారు.ఈ క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం,అవగాహన,అర్హులైన వారికి రిజిస్ట్రేషన్,ఆధార్ అప్డేట్,బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు తదితర అంశాలను చేపడతారని కమిషనర్ తెలిపారు.కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకుంటారని వెల్లడించారు.నగరపాలక సంస్థ మేయర్,డిప్యూటీ మేయర్లు,కోఆప్షన్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు,అవగాహన కల్పించాలని కమిషనర్ తెలిపారు.

## జనసంద్రంతో భయబ్రాంతులకు గురి



**నెల్లూరు జనవరి 11, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్న రా కదలిరా సభలకు తరలివెళుతున్న జనసంద్రాన్ని చూసి వైసీపీ నేత జగన్‌మోహన్‌రెడ్డి భయబ్రాంతులకు గురి అవుతన్నాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్అజీజ్ పేర్కొన్నాడు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అజీజ్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సానుభూతితో అద్భుతమైన మెజార్టీతో ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, ప్రజలపై రూ.13లక్షల వేలకోట్లు భారాన్ని మోపాడన్నారు. జగన్ అధికారంలోకి రావడంతోనే పరిశ్రమలు రావడంలేదని వివరించాడు. దఫాలవారీగా మద్యపాన నిషేదాన్ని చేపడతానని చెప్పి మాట తప్పడమే కాకుండా భవిష్యత్తులో మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని చూపించి అప్పులు తెచ్చిన ఘనుడు జగన్ అని అన్నాడు. లులు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రామాయపట్నం పేపర్‌మిల్, అదాని డెటా సెంటర్ లాంటి పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలివెళ్లాయని అబ్దుల్ ఆరోపించాడు. రాష్ట్రంలో పరిశ్రమలలోటుతో యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు. రాష్ట్రం ప్రస్తుతం సంక్షోభంలో ఉందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మనం పెట్రోల్‌కి అదనంగా రూ.14చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. మెగా డిఎస్సీ నిర్వహిస్తామని, జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి జగన్ మాట తప్పాడన్నారు. రాష్ట్రానికి ఇర్రిఫెరబుల్ డామేజ్ జరిగిందని, రాష్ట్రానికి బాగుచేయాలంటే అది కేవలం చంద్రబాబు వల్ల చంద్రబాబు మాత్రమే సాధ్యమవుతుందన్నారు. పేదలకు అన్నం పెట్టలేని రాజు రాష్ట్రాన్ని ఏం కాపాడగలరని ప్రశ్నించాడు. టీడీపీకి ఓటువేసి చంద్రబాబుని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అబ్దుల్అజీజ్ సూచించారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు నగర అధ్యక్షుడు మామిడాల మధు పాల్గొన్నారు.

## జిల్లాలో 128 మంది లెప్రసీ కేసులకు వైద్యం

**కావలి, జనవరి 11 ప్రభాతవార్త** జిల్లాలో 128 మంది లెప్రసీ కేసులకు వైద్యం అందజేస్తున్నామని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టిబి ఆఫీసర్, జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. గురువారం కావలి ఏరియా వైద్యశాలలో ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్‌లో భాగంగా పలు ప్రాంతాలను సందర్శించి ఈ కేసులను గుర్తించడం జరిగిందన్నారు. కోవూరు పిహెచ్‌సి, కొండబిట్రగుంట, ముసునూరు, కావలి ఏరియా వైద్యశాలలోని ఎఆర్‌సి సెంటర్, టిబి ల్యాబ్‌లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ రోజు మూడు కేసులను గుర్తించామన్నారు. లెప్రసీ వ్యాధికి 12 నెలల పాటు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందన్నారు.ఇది ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యం అందుకోవాలన్నారు.

# సోమిరెడ్డి.. ధైర్యం ఉంటే బినామి పట్టాలు చూపించగలవా?



**వెంకటాచలం జనవరి 11 ప్రభాతవార్త** సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి, దమ్ము,ధైర్యం ఉంటే సర్వేపల్లి నియోజకవర్గంలో ఏగ్రామంలో అయినా బినామి పట్టాలు .ఇచ్చినట్లు రుజువు చేయగలవాని కాకాణి ప్రశ్నించారు.మండల పరిదిలో రామదాసుకండ్రిగ గ్రామంలో పలు అభివృద్ధి పనులు,సిమెంట్ రోడ్లు డ్రైన్లను మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ప్రారంభించారు.అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ సర్వేపల్లి నియోజకవర్గానికి శని పట్టుకున్నట్లుగా సోమిరెడ్డి నిత్యం వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు.పట్టాలు పంపిణి చేస్తుంటే అదికారులకు పోన్ చేసి బెదిరించడం,కోర్టుకు లాగి ఉద్యోగాలు తీసి వేస్తామని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా,,అభివృద్ది కార్యక్రమాలు అపలేన్నారు.ఎన్నడు లేని విదంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ది సంక్షేమా కార్యక్రమాలు అమలు చేశామన్నారు.రామదాసుకండ్రిగలో సుదీర్ఘ కాలంగా సాగునీటి కాలువ పెడింగ్‌లో ఉంటే రైతులకు వ్యవసాయ సిజన్‌లోపు ఇచ్చిన మాట ప్రకారం సోంత నిదులతో సాగునీటి కాలువ పనులు చేస్తుంటే అడుగడుగునా సోమిరెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్ని చేశారని చివరికి కాలువ పూర్తి చేసి రామరాసుకండ్రిగ,ఇడిమేపల్లి రైతులకు సాగునీరు అందించి రామదాసుకండ్రిగ రైతులకు రెండో పంట పడించడం జరిగిందన్నారు.6 కోట్ల 25 లక్షలతో రామదాసుకండ్రికి అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు.పేదవాడి అభ్యున్నతికి అన్ని విదాల కృషి చేస్తూ ప్రభుత్వం మందుకు సాగుతుందని తెలిపారు.రాష్ట్ర మంత్రిగా ,సర్వేపల్లి నియోజకవర్గ శాసన సభ్యునిగా ,,మీ ఇంటి బిడ్డగా ,, పేదలకు అందుబాటులో ఉంటూ ,అన్ని విదాల అభివృద్ది చేస్తామని మంత్రి తెలిపారు.మాజీ సర్పంచ్ సాజహన్ ఆద్వర్యంలో మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.ఈకార్యక్రములో ఎంపీడివో ఎస్,కె,ముజీబున్నిసా, ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి,జిల్లా వైసిపి ఉపాధ్యాక్షలు మందల వెంకటశేషయ్య,సర్పంచ్ నాజుని,కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి,మండల కన్వీనఖ మోహన్‌నాయడు, ఎంపిటిసి సభ్యులు అంకయ్య,సుదాకర్ చెంచయ్య, వెంకటేశ్వర్లు, నరసయ్య తదితరులు పాల్గోన్నారు.

# అంబేద్కర్ జీవితగాధలో విద్యార్ధులు స్పూర్తి పొందాలి



**నెల్లూరు,జనవరి11 ప్రభాతవార్త-విద్య** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితగాధను తెలుసుకుని విద్యార్ధులు, నేటి యువత స్పూర్తిని పొందాలని నగర మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. సామాజిక సమతా సంకల్పం(జనభాగీదారి) కార్యక్రమంలో భాగంగా జిల్లా అదికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం నగరంలోని స్థానిక ఆర్టీసీ ప్రధానబస్టాండులో అంబేద్కర్ జీవిత గాధపై ఫోటో, బుక్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, కార్పోరేషన్ కమిషనర్ వికాస్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొనగా మేయర్ స్రవంతి రిబ్బన్‌కట్‌చేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతు ఈనెల 19న విజయవాడ స్వరాజ్‌మైదాన్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్నారని , రాష్ట్రమంతా పండుగలా అంబేద్కర్ స్పూర్తిని చాటేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ మాటా ్లడుతు ప్రజల్లో సామాజిన చైతన్యం తీసుకురావటమే లక్ష్యంగా గత నాలుగురోజులుగా అంబేద్కర్ స్పూర్తిని అందరికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. సోమవారంఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామని, మంగళవారం చర్చా వేదిక, బుధవారం రక్తదాన శిబిరం, గురువారం ఫోటోఎగ్జిబిషన్ నిర్వహిచంటం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నేడు నగరంలో భారీ మానవహారాన్ని ఏర్పాటుచేయనున్నామని తెలిపారు. ప్రజలు అందరు పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ చిరంజీవి, ఐ అండ్ పిఆర్ డిడి సదారావు, అడిషనల్ కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చంద్రుడు, ఆర్టీసీ ఆర్ఎం వెంకటశేష్య, నెల్లూరు 1 డిపో డిఎం మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రాలో ఎంపీడీఓతో క్రీడాకారుల వాగ్వాదం



**వరికుంటపాడు,జనవరి 11,ప్రభాతవార్త :** వరికుంటపాడులో జరుగుతున్న మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో తీవ్ర గందరగోళం నెలకొంది.బుధవారం ప్రారంభమైన కబడ్డి పోటీల్లో ఫైనల్ మ్యాచ్ ను సమయం మించిపోవడంతో గురువారానికి వాయిదా వేసారు. ఈ రోజు ఆ మ్యాచ్ ను నిర్వహించాల్సి ఉండగా వరికుంటపాడు టీం మాత్రమే రావడంతో ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి మ్యాచ్ ను నిర్వహించలేదు.దీంతో క్రీడాకారులు ఆ విషయం పై ఎంపిడిఓ,క్రీడాకారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.ఆటల్లో రాజకీయాలు ఎంటి అంటూ క్రీడాకారులు ప్రశ్నించడం,ఎంపిడిఓ రాజకీయనాయకులు చెప్పినట్లు పోటీలు నిర్వహిస్తున్నారనీ క్రీడాకారులు అసహనం వ్యక్తం చేశారు.అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. ఎంపిడిఓ క్షమాపణ చెప్పాలనీ,ఎంపిడిఓ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. పోలీసులు రంగప్రవేశం చేయడం, తహాశీల్దార్ ఎంపిడిఓ కార్యాలయానికి చేరి క్రీడాకారులకు సర్ది చేప్పే ప్రయత్నం చేయడం,ఎంపిడిఓ క్షమాపణ చెప్పాలంటూ క్రీడాకారులు తహాశీల్దార్ కు విన్నవించడంతో పాటు కబడ్డి ఆటకు సంబందించి ఫైనల్ మ్యాచ్ ను ఎందుకు నిర్వహించలేదో ,ఆటల్లో రాజకీయాలు ఎంటో ఎంపిడిఓ వచ్చి సమాధానం చెప్పే వరకు లేచేది లేదంటూ బైటాయించారు.అనంతరం తహాశీల్దార్ నేలపాటి మల్లికార్జున,ఎస్సై సుమన్ లు మరోమారు ఎంపిడిఓ చర్చించి శుక్రవారం నాడు మరో గ్రామంలో కబడ్డి మ్యాచ్ ను నిర్వహిస్తామని చెప్పగా అందుకు క్రీడాకారులు ఒప్పుకోకపోవడం విశేషం...ఎంపిడిఓ వచ్చి సమాధానం చెప్పాలనీ క్రీడాకారులు తహాశీల్దార్ కు చెప్పడంతో తహాశీల్దార్ ఖరాఖండిగా శుక్రవారం రామాపురంలో ఉదయం 9 గంటలకు కబడ్డి ఫైనల్ మ్యాచ్ ను నిర్వహిస్తామనీ చెప్పడం,ఆపై ఎస్సై క్రీడాకారులకు నచ్చచెప్పి పంపారు.

# ఓటర్ల తుది జాబితా రూపకల్పన ప్రక్రియ వేగవంతం చేయండి

**నెల్లూరు కార్పొరేషన్,జనవరి11,ప్రభాతవార్త** జనవరి నెల 5వ తేదీ వరకు అందుకున్న 6,7,8దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నేటి సాయంత్రానికి తుది ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు.ఎన్నికల విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలో ఏ.పి.జె అబ్దుల్‌కలాం సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 6,7,8ఫామ్స్‌ను పూర్తిస్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుదిఓటర్ల జాబితాను పారదర్శకంగా పూర్తి చేయాలని ఎన్నికల విభాగం అధికారులు,సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. సూపర్వేజర్లు యాక్షన్‌ప్లాన్ తయారు చేసుకోవాలని తెలిపారు.జాబితా రూపకల్పన ప్రక్రియను అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రక్రియలో ఏవైనా టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే ఏ.ఆ.ఆర్.ఓ.లు ఎలక్షన్ సిబ్బందిని సంప్రదించాలని కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓ.లు దేవీకుమారీ, శ్రీనివాసులు, నిర్మలానందబాబా, సూపర్వైజర్లు,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# జగనన్న తోడుతో చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు



**నెల్లూరు అర్బన్,జనవరి11,ప్రభాతవార్త** చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా జగనన్న తోడు పథకానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రూపకల్పన చేసి,జిల్లాలో 8విడతల్లో రూ.165.60కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారని జడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.జగనన్న పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన చిరు వ్యాపారస్తులకు 10వేల రూపాయల చొప్పున బ్యాంకులు కొత్తగా మంజూరు చేసిన వడ్డీలేని రుణాలను,వడ్డీ రీయింబర్స్మెంట్‌ను గురువారం ఉదయం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి బటన్‌నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,డి.ఆర్.డి.ఎ పిడి సాంబశివారెడ్డి,మెప్మా పిడి రవీంద్ర,జగనన్నతోడు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనం అరుణమ్మ మీడియాతో మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో చిరు వ్యాపారుల కష్టాలను అర్ధం చేసుకున్న ముఖ్యమంత్రి వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు జగనన్నతోడు పథకం ద్వారా 10వేలు వడ్డీలేని రుణాలు అందిజేసి చిరు వ్యాపారులు,సాంప్రదాయ,హస్త కళాకారులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు.దీంతో చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుని ఆనందంగా జీవిస్తున్నారని,పేద,బడుగు,బలహీన వర్గాల వారికోసం నిరతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

**జిల్లాలో 18858 మంది చిరు వ్యాపారులకు రూ.19.95కోట్లు జమ.......**

జిల్లాలో జగనన్న తోడు పథకం 8వ విడత కింద 18858మంది వ్యాపారులకు 19.95కోట్లు రూపాయలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తెలిపారు.అలాగే వడ్డీ జమకింద 27636మంది లబ్ధిదారులు రూ.52.86లక్షలు జమచేసినట్లు చెప్పారు. నిరుపేదలైన చిరు వ్యాపారులు గతంలో అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ఆర్థికంగా ఎంతో నష్టపోయారని,వారి బాధలను గుర్తించిన ముఖ్యమంత్రి వడ్డీ లేకుండా 10వేల నుంచి 13వేల వరకు పెంచుకుంటూ పోతున్నట్లు చెప్పారు.చిరు వ్యాపారు జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఈ పథకాన్నిఅర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం చిరు వ్యాపారులు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించి,లబ్ధిదారులతో కలిసి మెగా చెక్కులను ఆవిష్కరించారు.

## ఉదయగిరి ఘనంగా బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు



ఉదయగిరి,జనవరి11,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర 54వ జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు చింతనబోయిన శివకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీగా తరలి వచ్చి ఆయనపై ఉన్న అభిమానంతో భారీ కేక్‌ను,భారీ ఫ్లెక్సీలను,బాణాసంచా ఏర్పాటు చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో శివకృష్ణ మాట్లాడుతూ బీద రవిచంద్ర అన్న ఇలాంటి పుట్టినరోజులు మర్నెన్నో జరుపుకోవాలని,నియోజకవర్గంలో ఆయనకు ఉన్న అభిమానం ఇక్కడికి తరలివచ్చిన టిడిపి అభిమానులను చూస్తే అర్థమవుతుందని తెలిపారు.టిడిపిలో బీద రవిచంద్ర అన్న లాంటి నాయకుడు ఉండటం మా అందరి అదృష్టమని ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తరుపున మరిన్ని కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాబాషా,కాన్న,బచ్చల సురేష్,జల్సా యాదవ్,హరీష్ యాదవ్,చమికల వెంకటేష్,బిపి యాదవ్,కొండలరావు యాదవ్,సుహేల్,అంబటి మస్తాన్,హరికృష్ణ,వెంగలరావు,గడ్డంనాయుడు,రమణ,సిద్ధు,పిచ్చయ్య,ఈశ్వరయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## మేకపాటి ఆధ్వర్యంగా మెగా క్రికెట్ టోర్నమెంట్



**ఉదయగిరి,జనవరి11,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గుడినెరవ గ్రామంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ వైస్ ఎంపీపీ బాలిబోయిన శ్రీను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గ్రామాల్లోని యువకుల కోసం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భారీ ప్రైస్ మనీతో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.తాము అడిగిన వెంటనే గుడినెరవలోని ఎస్సీకాలనీ నందు చుట్టపక్కల గ్రామాలవారి కోసం టోర్నమెంట్ ఏర్పాటు చేసి అందుకు తగిన సహాయ సహకారాలు అందజేశారన్నారు. ఆసక్తి కలిగిన యువకులు 12వ తేదీ నుండి జరిగే ఈ పోటీల్లో పాల్గొని క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి బహుమతులు గెలుచుకోవాలని తెలిపారు.

## వెంగల్‌రావునగర్‌లో ప్రజా సంకల్పయాత్ర కార్యక్రమం



**ఉదయగిరి,జనవరి11,ప్రభాతవార్త** ఉదయగిరి మండలం వెంగల్‌రావు నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని మండలస్థాయి అధికారులు డి.ఈశ్వరమ్మ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రవేశపెట్టిన అటల్ పెన్షన్ యోజన,వికసిత్ భారత్ లాంటి ఎన్నో కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ఎన్నో రకాల పథకాలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని,వాటి గురించి తెలుసుకుని ఆ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఎంఈవో తోట శ్రీనివాసులు,ఈవోపిఆర్డి మల్లికార్జున,విఆర్వో బిల్లుపాటి వెంకటేశ్వర్లు,బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన పశుభీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఉదయగిరి,జనవరి11,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ శశిధర్ విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశువుల భీమా పథకాన్ని తిరిగి ప్రారంభించిందని,ప్రతి పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.బిపిఎల్,ఎస్సీ,ఎస్టీ,సామాజిక వర్గానికి చెందిన పాడి రైతులు 20శాతం భీమా నగదును చెల్లించాలని మిగతా వారు 50శాతం నగదు చెల్లించాలని ఆయన తెలిపారు.రాష్ట్రంలోని పాడిరైతులు గొర్రెలు,మేకలు,పందుల పెంపకం దారులు ఈ భీమా పథకాన్ని వినియోగించుకోవచ్చునని తెలిపారు. గతంలో ఉన్న వైయస్సార్ పశునష్టపరిహారం పథకం స్థానంలో పథకాన్ని నూతనంగా ప్రారంభించారని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు స్థానికంగా ఉండే రైతుభరోసా కేంద్రాలను సందర్శించాలని ఆయన పాడిరైతులకు విజ్ఞప్తి చేశారు.

## విద్యాశాఖ కార్యాలయ ఉద్యోగుల సమ్మె విరమణ



**ఉదయగిరి,జనవరి11,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో మస్తాన్‌వలీ విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి మండలంలోని సమగ్ర శిక్ష మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో పనిచేయుచున్న సిఆర్ఎమ్‌టిలు,ఎమ్ఐఎస్ డెటా ఎంట్రీ ఆపరేటర్లు గత సంవత్సరం డిసెంబర్ 20వ తేదీ నుండి సమ్మె నిర్వహించారని తెలిపారు.సమాన పనికి సమాన వేతనం,ఎమ్‌టిఎస్ అమలు,రెగ్యులరైజేషన్ మొదలైన డిమాండ్లతో సమ్మె కొనసాగించారని తెలిపారు.10వ తేదీ సాయంత్రం జరిగిన చర్చల్లో వారి డిమాండ్లలో కొన్నిటికి ఒప్పుకోవడంతో 11వ తేదీ గురువారం ఎంఈవో మస్తాన్‌వలీకి విధుల్లో చేరుతున్నట్లు వినతి పత్రం అందజేశారు.

## రెడ్‌క్రాస్‌లో బీద పుట్టినరోజు సందర్భంగా రక్తదానం




**నెల్లూరు జనవరి 11, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా నగరంలోని మద్రాసుబస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లాశాఖలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ జడ్ శివప్రసాద్ ఆదేశాల మేరకు, వైద్య విభాగం జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ సిరాజ్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది రక్తదానం చేశారు. అనంతరం సిరాజ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగి, ఆ పదవులకే వన్నె తెస్తున్న నాయకుడు రవిచంద్రన్నారు. నేడు ఆయన పుట్టినరోజు పురస్కరించుకుని రక్తదానం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన ఇంకా మరెన్నో ఉన్నతమైన అధిరోహించాలని సిరాజ్ ఆకాంక్షించాడు. ఈ శిబిరంలో డాక్టర్ వై శ్రీనివాసులురావు, డాక్టర్ కిరణ్‌కుమార్, ఆర్ఎంపీలు ధనలక్ష్మి, విఎల్ నారాయణరావు, శ్రీనివాసులు, పారామెడికల్ సిబ్బంది సద్దాంహుస్సేన్, భాను, నవీన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి సిహెచ్‌సికి ఇన్‌క్లీజన్ పంపు,స్క్రీన్ బహుకరణ



**బుచ్చి జనవరి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సిహెచ్‌సికి పొన్నలూరు సునీలమ్మ, చిన్నరెడ్డివినతమ్మలు దొడ్ల కోదండరామిరెడ్డి చేతుల మీదుగా ఇన్‌క్లీజన్ పంపు,స్క్రీన్ బహుకరించారు.ఈ సందర్భంగా దొడ్ల కోదండరామిరెడ్డి మాట్లాడుతు ఈరెండు పిల్లలకు,పెద్దలకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం సిహెచ్‌సికి గతంలో కూడా మా బందువుల ద్వారా,మేము సొంతంగా అనేక వైద్య పరికరాలు తీసి ఇవ్వడం జరిగిందని అన్నారు. త్వరలో దొడ్ల రుక్మిణమ్మ వరదారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా సిటిజి మిషన్ కూడా త్వరలో వచ్చేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం వైద్యశాలకు అనేక మంది పేదలు వస్తుంటారు. వారందరికి మెరుగైన వైద్యం అందాలన్న సంకల్పంతో మావంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని కోదండరామిరెడ్డి తెలిపారు. అనంతరం వైద్యశాల మెడికల్ ఆఫీసర్ పద్మజా మాట్లాడుతు ఈ వైద్యశాలకు కొదండరామిరెడ్డి అనేక పర్యాయాలు వైద్యపరికరాలు అందజేశారని ఆమె తెలిపారు.వాటర్‌ప్లాంట్ మెయిన్‌టెన్స్ కూడా ఆయన సొంతంగా ఇస్తున్నారని తెలిపారు. గతంలో కూడా వైద్యశాలకు అనేక పర్యాయాలు సహాయ సహకారాలు అందించారని ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలా వైద్యశాలను అభివృద్ధి చేస్తుందని దానికి తోడు దాతల సహకారం కూడా అందిస్తే ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా కోదండరామిరెడ్డిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సమద్,డాక్టర్ ప్రత్యూషా,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాలకు చీరలు,దుప్పట్లు పంపిణీ



**సంగం జనవరి 11 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలోని కాలువకట్ట మీద ఉన్న 17 గిరిజన కుటుంబాలకు పద్మభూషణ వెన్నెలకంటి రాఘవయ్య మెమోరియల్ ఆంధ్రరాష్ట్ర గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు,సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా గిరిజనులకు చీరలు,దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతు రియల్‌ఎస్టేట్ వ్యాపారి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి దాతృత్వం వహించారని అన్నారు. వ్యాపారి వెంకటేశ్వర్లుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.పండుగ కాలం దానికి తోడు చలికాలం వారికి దుప్పట్లు, చీరలు ఇవ్వడం చాలా అభినందనీయమని అన్నారు. సిహెచ్ ప్రసాద్,డి.శరవణ్,వై బుజ్జయ్య,అంజయ్య,వెంకయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్‌జామ్ టైలర్ రఫిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, జనవరి 11 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డిగ్‌జామ్ టైలర్ రఫీ నివాసానికి కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి వెళ్లారు. ఆయన కాలుకు ఆపరేషన్ చేసిన విషయాన్ని తెలుసుకుని వంటేరు పరామర్శించారు. వంటేరు అభిమానిగా వున్న టైలర్ రఫీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భయపడవద్దని ధైర్యం చెప్పారు.

## అంగన్‌వాడీల సమ్మెకు మద్ధతుగా ర్యాలీ




**ఆత్మకూరు,జనవరి11,ప్రభాతవార్త :** తమ సమస్యల సాధనకోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు గత 31రోజులుగా చేస్తున్న సమ్మెకు మద్ధతుగా గురువారం ఆత్మకూరు పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తు రోడ్డుపై రోధిస్తుంటే వారి సమస్యలు కంటికి కనపడడం లేదు కానీ వారి వెనుక పార్టీలు, పార్టీల జెండాలు మాత్రం కళ్ళకు కన్పిస్తున్నాయని ప్రభుత్వ నేతలు వాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వీరి సమస్యల పరిష్కారం చేయాలని వీరికి తమ పార్టీ అండగా ఉంటుందని వారు వాఖ్యానించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ఐద్వా నాయకులు , పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎంసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం



**వింజమూరు,జనవరి11,ప్రభాతవార్త :** వింజమూరులో ముస్లిం మైనార్టీ క్రికెట్‌లీగ్-14 క్రీడా పోటీలను గురువారం ఉదయగిరి వైకాపా సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎంఎంసిఎల్ టీమ్ నిర్వాహకులు క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. గడిచిన 13సంవత్సరాలుగా ఈపోటీలు నిర్వహిస్తూ ఎంతో మంది క్రీడాకారులను ప్రోత్స హించడం శుభపరిణామమన్నారు. తమ సోదరుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి 1983లో ఎన్నికల సంగ్రామంలో నిలిచినప్పుడు తాను కూడా రాజకీయ ప్రచారానికి వెళుతున్న సమయంలో గ్రామీణప్రాంతాల్లో క్రీడాకారులు రాజకీయ నాయకులు క్రికెట్ కిట్‌లను కోరడం వారు అందజేయడం జరిగేదన్నారు. నేడు ప్రపంచ స్థాయిలో ఆడుతున్న క్రీడాకారులు గతంలో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చినవారేనన్నారు. క్రీడాకారులు స్నేహపూరిత వాతావరణంలో క్రీడల్లో పాల్గొనాలన్నారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మాశిలామణి, నిర్వాహకులు షేక్ తాటిచెట్ల కాలేషా, అబ్దుల్‌సలాం, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, మ ఓడల పార్టీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులు రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్‌రెడ్డి, జిల్లా వైకాపా ప్రచార కార్యదర్శి అంకినపల్లి నర్సింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి నర్సింహారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, షేక్‌రఫి, కరీం తదితరులు పాల్గొనా న్నరు.

## నేడు విఆర్‌సి కూడలిలో మానవహారం

**నెల్లూరు అర్బన్,డిసెంబర్11,ప్రభాతవార్త** స్థానిక విఆర్‌సి కూడలిలో శుక్రవారం ఉదయగం 8గంటలకు మానవహారం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 19వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణను పురస్కరించుకుని సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని విఆర్‌సి కూడలిలో మానవహారం ఏర్పాటు అవుతుందని,ఈ మానవహారంలో అందరూ పాల్గొనాలని కలెక్టర్ హరి నారాయణన్ కోరారు.

## అగ్రికల్చర్ కార్యాలయంలో చోరీకి యత్నం



**వింజమూరు,జనవరి11,ప్రభాతవార్త** : వింజమూరులోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించినట్లు ఎడి రామిరెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం రోజులాగే కార్యాలయం సమయం దాటిన తర్వాత తాళాలు వేసుకొని వెళ్ళారన్నారు. రాత్రి 9గంటల సమయంలో తలుపులు తడుతున్నట్లు శబ్ధం రావడంతో ఆ ప్రాంతంలో ఉన్న వారు వ్యవసాయ కార్యాలయం వద్దకు వెళ్ళారు. వారిని చూసి గుర్తు తెలియని వ్యక్తులు పారిపోయారు. విషయం తెలుసుకున్న వ్యవసాయాధికారులు కార్యాలయానికి వచ్చి తలుపులకు కొత్త తాళాలు వేసి పోలీసులకు సమాచారం అందించారు. ఇటీవల వింజమూరు మండలంలో వరుసగా చోరీలు జరుగుతున్నాయి. పంట పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల వైర్లు, సోలార్ పేనల్స్ తదితర చోరీలు జరుగుతున్నాయి. ఇటీవల ఇరిగేషన్ కార్యాలయంలో తలుపులు పగులగొట్టి ఇనుపసామాగ్రిని దొంగిలించడంతో ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు పోలీసులకు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చోరీలు జరిగితే విలువైన రికార్డులు పోతాయని అధికారుల్లో భయం నెలకొంది. పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తిని సత్కరించిన న్యాయవాదులు



**కావలి, జనవరి 11 ప్రభాతవార్త** కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మిని వెస్ట్ గోదావరి జిల్లాలోని నర్సాపూర్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీ చేశారు. గురువారం కావలి మాజీ ఎజిపి, సీనియర్ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోట్లూరి మాట్లాడారు. న్యాయమూర్తి వరలక్ష్మి కొద్దికాలమే పనిచేసినా కొన్ని కేసులలో మంచితీర్పులు ఇచ్చి ప్రశంసలు అందుకున్నారన్నారు. న్యాయవాది పోట్లూరితో పాటు న్యాయవాదులు రాఘవరావు, జోసఫ్, అలేఖ్య, సిబ్బంది విజయ్‌కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలు



**నెల్లూరు టౌన్, జనవరి11, ప్రభాతవార్త** స్వాతంత్ర సమరయోధుడు బ్రిటీష్ పాలకుడ బానిసత్వం నుంచి భారతీయులను స్వతంత్రంగా జీవించేందుకు పోరాటం చేసిన వారిలో వడ్డే ఓబన్న ఒకరని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని జేమ్స్‌లో గురువారం వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న 217 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దయాకర్ ముఖ్య అతిధిగా పాల్గొని వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో కర్నూలు జిల్లాలో పుట్టిన వడ్డె ఓబన్న అతి పిన్న వయసులోనే రేనాటి సంస్థానంలో నరసింహారెడ్డికి వ్యక్తిగత మంత్రిగా రేనాటి రాయలసీమ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. బ్రిటీష్ వారు భారతదేశానికి వ్యాపార నిమిత్తం వచ్చి దేశ ప్రజలను బానిసలుగా చేసి రైతుల వద్ద నుంచి అధిక సిస్తులు వసూళ్ల చేస్తూ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తూ దుర్మార్గమైన పాలనను సాగిస్తూ భారతీయులను పరిపాలిస్తున్న తెల్లదొరలకు వ్యతిరేకంగా కి.శ 1846 సంవత్సరంలో రేనాటి ప్రాంతంలో బ్రిటీష్ వారి పై యుద్ధం ప్రకటించి పోరాడుతూ తెల్లదొరల గుండెల్లో వణుకు పుట్టించిన రేనాటి యుద్ధవ వీరుడు స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ముద్దు బిడ్డ వడ్డె ఓబన్న అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, అచ్చి తిరుపాలు, బెల్లంకొండ నాని, మస్తానయ్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల నడుమ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి జన్మదిన వేడుకలు

**నెల్లూరు టౌన్, జనవరి 11, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి జన్మదిన సందర్భంగా నెల్లూరులోని గీతామయి ఆసుపత్రి, గీతామయి వృద్ధాశ్రమం వారి కుమారులు డాక్టర్ వేమిరెడ్డి ప్రీతంరెడ్డి, డాక్టర్ వేమిరెడ్డి సిద్దార్థరెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. గీతామయి వృద్ధాశ్రమం నందు వారి కుమారుడు డాక్టర్ సిద్దార్థరెడ్డి పాల్గొని అన్నదానం చేయడం జరిగింది.గీతామయి వృద్ధాశ్రమ నిర్వాహకులు తమ్మినేని పాండు మాట్లాడుతూ పట్టాభిరామిరెడ్డి కుమారులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారికి సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గీతామయి వృద్ధాశ్రమం నిర్వాహకులు తమ్మినేని పాండు, బాబ్జాన్, భాస్కర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీసీఐ కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు




**నెల్లూరు టౌన్, జనవరి 11, ప్రభాతవార్త** జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డులో ఉన్న ఓసీసీఐ కార్యాలయంలో గురువారం వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసీసీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయులు భారతదేశానికి వ్యాపార నిమిత్తం వచ్చి దేశ ప్రజలను బానిసలుగా చేసి నానా ఇబ్బంది పెట్టడాన్ని వడ్డే ఓబన్న వ్యతిరేకించారని అన్నారు. రైతుల వద్ద నుంచి అధిక సిస్తులు వసూళ్ల చేస్తూ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తూ దుర్మార్గమైన పాలనను సాగిస్తూ భారతీయులను పాలించడాన్ని సహించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఓసీసీఐ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి రమణయ్య, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## 23న జడ్‌పీ ఏడు స్థాయి సంఘ సమావేశాలు

**నెల్లూరు అర్బన్,జనవరి11,ప్రభాతవార్త** జిల్లా పరిషత్ ఏడు స్థాయి సంఘ సమావేశాలు ఈ నెల 23న జరుగుతాయని జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు తప్పక హాజరు అవుతారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ప్రణాళిక,ఆర్థిక,పనులు,గ్రామీణ అభివృద్ధి,వ్యవసాయ,విద్యా,వైద్యం,స్త్రీ శిశు,సాంఘీక అంశాలపై సమావేశాలు జరుగుతాయని సీఈఓ చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.

## రైల్వే కార్మికులు నిరాహారదీక్ష



**బిట్రగుంట, జనవరి 11 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి ఎన్‌పిఎస్ తీసివేసి ఓపిఎస్‌ని అమలు చేయాలని కోరుతూ ఎన్‌జెసిఎ ఎన్‌ఎఫ్ఐఆర్, ఎస్ఇఆర్ఇఎస్‌ల ఆధ్వర్యంలో మర్రి రాఘవయ్య పిలుపు మేరకు బిట్రగుంటలో రైల్వే ఉద్యోగులు ఒక రోజు నిరాహారదీక్ష చేశారు. బిట్రగుంట రైల్వే స్టేషన్ ఎదురుగా గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పిఎస్ నుండి ఓపిఎస్ అమలు చేయాలని కార్మిక సంఘాలు నిరాహారదీక్షలు చేస్తున్నాయన్నారు. అందులో భాగంగా బిట్రగుంటలో నిరాహారదీక్ష చేపట్టినట్లు తెలిపారు. కార్మికులందరికి ఎన్‌పిఎస్‌కు బదులు ఓపిఎస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎంప్లాయిస్ బిట్రగుంట బ్రాంచి చైర్మన్ గోవిందరాజు, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి తులసి, ఆఫీస్ బేరర్స్ ఎస్.కె.మస్తాన్, పవన్ కుమార్, వరప్రసాద్, విజయభాస్కర్, తిరుపతి, రమణ, బ్రహ్మయ్యలతో పాటు రైల్వే గార్డులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో రంగవల్లుల పోటీలు



**బిట్రగుంట, జనవరి 11 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కళలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు వ్యవహరించారు. విజేతలకు సంక్రాంతి పర్వదినం రోజు బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమానికి సాయి సేవకులు తమ సహాయ సహకారాలు అందించారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం చేసిన పసుపులేటి



**కావలి రూరల్, జనవరి 11 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో అగ్నిప్రమాదానికి ఐదు ఇళ్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితులకు అండగా వుండేందుకు పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఒక్కో కుటుంబానికి పది వేల రూపాయలు చొప్పున ఐదు కుటుంబాలకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఎవరు అధైర్యపడవద్దని అండగా వుంటామని సుగుణమ్మ భరోసా ఇచ్చారు. ప్రమాదం జరిగిందని తెలుసుకుని తమ ప్రాంతానికి వచ్చి పరామర్శించడమే కాకుండా ఆర్థిక సాయం చేసిన పసుపులేటి కుటుంబానికి బాధితులు ధన్యవాదాలు తెలిపారు. టీం పసుపులేటి సభ్యులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు 20 మంది బాలురు, 15 మంది బాలికలు ఎంపిక



**కావలి రూరల్, జనవరి 11 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని మినీ స్టేడియంలో నెల్లూరు జిల్లా బాలుర, బాలికల 49వ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలకు 150 మంది పాల్గొన్నారు. ప్రతిభ చూపిన 20 మంది బాలురను, 15 మంది బాలికలను ఎంపిక చేసినట్లు నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గద్దె వెంకటేశ్వర్లు, చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, కార్యదర్శి వాయిల శ్రీనివాసులు తెలిపారు. ఎంపికైన వారికి ఈ నెల 16వ తేది నుండి కావలి మినీ స్టేడియంలో కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలకు ఉమ్మడి నెల్లూరు జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాలుర, బాలికలకు అన్ని రకాల సౌకర్యాలను అసోసియేషన్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ కల్పించారు. సెలక్షన్ కమిటీ సీనియర్ క్రీడాకారులు గడ్డం శ్రీనివాసులు, జి.వి.మణి, యం.రవిబాబు, కావలి విశ్వోదయ బాలుర పాఠశాల సీనియర్ ఫిజికల్ డైరెక్టర్, కావలి వివిఎస్‌యు ఫిజికల్ డైరెక్టర్ మణికంఠలు పాల్గొన్నారు.

## బిసిఇఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కావలి రూరల్, జనవరి 11 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో గురువారం మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ బిసిఇఎఫ్ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నగళ్ళ మాట్లాడుతూ బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ కావలిలో ఏర్పాట్లు చేయడం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిఇఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మా రవి, వాసిలి సురేష్, కావలి డివిజన్ నాయకులు పి.మాధవ, వి.మాధవ, పి.చెన్నుకృష్ణయ్య, ఎ.వెంకటేశ్వర్లు, పి.రమేష్, రమణయ్య, వై.రమణయ్య, సి.హెచ్.ప్రసాద్, ఎన్.రామయ్య, వి.వేణుగోపాల్, ఆదెయ్యలు పాల్గొని బిసిఇఎఫ్ ఆవశ్యకత, భవిష్యత్ కార్యాచరణ గురించి వివరించారు. బిసిఇఎఫ్ క్యాలెండర్‌కు ఆర్థిక వనరులు సమకూర్చిన ఎనజిక్ కంగెన్ ఇవైజర్ డిస్ట్రిబ్యూటర్ పి.వి.తులసి, చెన్నకృష్ణయ్యను పలువురు అభినందించారు.

## విద్యుత్ సర్వీసులను వెంటనే ఇవ్వాలి



**నెల్లూరు జనవరి 11, ప్రభాతవార్త-వైద్యం** వ్యవసాయ సంబంధిత విద్యుత్ సర్వసులను వెంటనే ఇవ్వాలని జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి విజయన్ ఆదేశించారు. గురువారం నగరంలోని విద్యుత్‌భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారులతో టెలికాన్ఫరెన్స్‌ను విజయన్ నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సర్వీసులతోపాటు, ట్రాన్స్‌ఫార్మర్లను కూడా ఈ వారంలోనే ఇస్తామన్నారు. విని యోగదారుడికి ఇచ్చే విద్యుత్ బిల్లులు ఐఆర్‌డిఏ ద్వారా స్కానింగ్ చేసి బిల్లులు ఇవ్వాలని, మ్యానువల్ బిల్లింగ్ ఎక్కడ జరగకూడదని హెచ్చరించాడు. ఖచ్చితమైన రీడింగ్ తీసి బిల్లులను సకాలంలో ఇవ్వడం మన సంస్థ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్నకు చెపుతాంకి వచ్చిన ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించాడు. ఏపీఎస్పీడిసిఎల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జీఐఎస్ సర్వే త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ క్రమం తప్పకుండా ఖచ్చితంగా చేయాలని ఆదేశించాడు. అధికారులు తప్పనిసరిగా ప్రతిఒక్క అంతరాయాన్ని ఉజ్రామిత్రలో పొందుపరచాలని సూచించాడు. ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్యూర్స్ ఎక్కువగా ఉన్నాయని వాటిని తగ్గించాలన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రతిఒక్కరు సేఫ్టీ కిట్స్ ధరించి విద్యుత్ పనులను చేయాలని, ప్రతి సెక్షన్‌లో సేఫ్టీ ఉన్నాయని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, అసిస్టెంట్ ఇంజనీర్స్ కల్పన, అనిల్, నరసింహారావులు పాల్గొన్నారు.

**ఐ.డి కార్డు పోయినది**
నా పేరు మనుబోటి శ్రీనివాసులు, నేను Sravya Agencies లో HDFC Bank తరపున Collection & Recovery Agent గా పని చేస్తున్నాను. నా ఉద్యోగానికి సంబంధించి I.D Card పొదలకూరు నుండి నెల్లూరుకు బైక్‌పై వెళుతుండగా పొదలకూరులో 09/01/2024 మంగళవారం నా పోయినది. నా (I.D Card No:230818963000063). ఎవరికైనా దొరికినచో దయచేసి మాకు తెలియజేయగలరు. ఫోన్ నెం.9441565387, 9666833312, 9703923773
మనుబోటి శ్రీనివాసులు, Sravya Agencies

## ఉదయగిరిలో వైసీపీ ఆత్మీయ సమావేశానికి హాజరుకానున్న విపిఆర్

**ఉదయగిరి, జనవరి11, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని పంచాయతీ బస్టాండ్ సెంటర్లో జనవరి 12వ తేదీన ఉదయం 11గంటలకు జరిగే వైసీపీ ఆత్మీయ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారని, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఉదయగిరి మండలంలోని కుర్రపల్లి గ్రామంలో విపిఆర్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారని, అక్కడ ప్రజలతో మమేకమై పార్టీ విషయాలపై చర్చిస్తారని తెలిపారు. అనంతరం ఉదయగిరిలోని వైసీపీ నాయకులతో సమావేశం నిర్వహించి అందులో పాల్గొంటారని తెలిపారు. సామావేశం అనంతరం ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో జరిగే కార్యక్రమంలో నియోజయవర్గ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నియోజకవర్గ నాయకులతో సమావేశమవుతారని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ నలుమూలల నుండి వైసీపీ అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆదరణ కేంద్రానికి కాండ్ర సతీష్‌నాయుడు వితరణ

**బిట్రగుంట, జనవరి 11 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రానికి కాండ్ర యువనేస్తం అధినేత కాండ్ర సతీష్‌నాయుడు 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు, సంక్రాంతి కానుకలు అందజేసినట్లు ఆదరణ కేంద్రం డైరెక్టర్ కె.సింహాద్రిరావు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఆదరణ కేంద్రానికి తనవంతు సాయం అందించడంతో తాగునీటి కోసం బోర్‌వెల్ వేయించి తాగునీరు సౌకర్యం కల్పించినందుకు సతీష్‌నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టేపల్లి భవానీ కూడా పాల్గొన్నారు.

## జనసేన,టిడిపి ఉమ్మడి అభ్యర్ధి గెలుపునకు కృషి చేయాలి



**వెంకటాచలం జనవరి 11 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్ధి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకుడు బొబ్బేపల్లి సురేష్‌నాయుడు తెలి పారు. విజయ యాత్రలో భాగంగా నాలుగో రోజు నిడిగుంటపాళెం నుంచి ప్రారంబమైన యాత్ర ఇక్కపాళెం, సర్వేపల్లి, తిక్కవరప్పాడు, మీదగా గోలగమూడికి చేరుకోని భగవాన్ వెంకయ్య స్వామి అశీస్సులు తీసుకున్నారు. జనసేన, టిడిపి ఉమమడి అభ్యర్ధి గెలుపు వెంకయ్య స్వామి అశీస్సులు ఉండాలని స్వామిని ప్రార్ధనించినట్లు సురేష్ వెల్లడించారు. రాష్ట్రంలో జససేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. ప్రతి ఒక్కరు, జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్ధి గెలుపు గ్రామ స్దాయి నుంచి కష్టపడి పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రములో నిడిగుంటపాళెం టిడిపి నాయకులు రాపూరు రాదాకృష్ణనాయడు, స్వాగతం పలికారు. జనసేన వీర మహిళ గుమినేని వాణి భవాని, పెనిశెట్టి మల్లికార్జున్, శ్రీహరి, దయకార్, చెంచయ్య, వెంకీ, అశోక్, మస్తాన్, తదితరులు పాల్గోన్నారు.

## 150 మంది గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన హ్యాపీ సేవా సంస్థ

**కావలి రూరల్, జనవరి 11 ప్రభాతవార్త**



హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా ఆధ్వర్యంలో కావలి పట్టణం 17వ వార్డు బుడమగుంట గిరిజన కాలనీలోని 150 మందికి గురువారం దుప్పట్లు, బిరియాని ప్యాకెట్లు, స్వీట్లు దాత గుంటూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎస్.విజయచంద్ర సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఘనీబాషా మాట్లాడుతూ నాచిరకాల మిత్రులు గుంటూరు సిఐ ఎస్.విజయచంద్ర తన తల్లి ఎస్.సాలమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం దాత విజయచంద్ర మాట్లాడుతూ సయ్యద్ ఘనీబాషా ఇటీవల సేవారత్న అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, సలహాదారు చేవూరు ప్రభయ్య, అంచిపాక హాజరత్తయ్య, సయ్యద్ నౌదాది ఆలి, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లాల్‌బహుదూర్‌శాస్త్రి వర్ధంతి వేడుకలు



**ఆత్మకూరు ,జనవరి11, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన మర్రిపాడులో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండల ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ నారాయణరావు ఆధ్వర్యంలో గురువారం లాల్‌బహుదూర్‌శాస్త్రి 58వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

## ఈ నెల 19 నుంచి మండలంలో కులగణన

**కోవూరు, జనవరి 11ప్రభాతవార్త**



:కోవూరు మండల పరిధిలోని అన్ని సచివాలయ ప్రాంతాల్లో ఈ నెల 19 నుంచి కులగణన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం దీనికి సంబంధించి మండలస్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ కులగణన కార్యక్రమాన్ని వలంటీర్, సచివాలయ ఉద్యోగి సంయుక్తంగా చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కులగణనకు సంబంధించి ప్రజలు సమాచారం ఇవ్వాలే తప్ప వాటికి సంబంధించిన పత్రలను సర్వే బృందాలకు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకరించి ఈ కులగణన కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వివిధ శాఖల ఏఈలు జగదీష్, మాధవయ్య, ఏపీఎం వెంకటస్వామి, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, ఎంఈవోలు రహీమ్, చెంచులక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో రైతులకు యూరియా కొరత లేదు



**కోవూరు, జనవరి 11ప్రభాతవార్త** : జిల్లాలో రైతులకు సంబంధించి ఈ రబీ సీజన్‌లో యూరియాకు కొరత ఉందని , కొన్ని మీడియా చానెల్స్ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని, అటువంటి మాటలను రైతులు నమ్మవద్దని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బా బురెడ్డి అన్నారు. కోవూరులోని వైసీపీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన అన్ని రకాల యూరియా, పురుగు మందులు రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు సంబంధించి ఈ సాజన్‌కు గానూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యవసాయ అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు.

## అంగన్‌వాడీ గోడలకు నోటీసులు



**కోవూరు, జనవరి 11ప్రభాతవార్త** :కోవూరు ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, అంగన్‌వాడీ కార్యకర్తల ఇళ్ల దగ్గర షోకాజ్ నోటీసులను అంటించే ఏర్పాట్లును గురువారం పూర్తిచేశారు. సచివాలయ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు మండలంలోని ప్రతి కేంద్రానికి వెళ్లి కేంద్రంలోనూ, అంగన్‌వాడీ కార్యకర్తల, ఆయాల ఇళ్ల దగ్గర గోడకు అంటించే ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఒక షోకాజ్ నోటీసులు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు రిజిస్టర్ పోస్టులో పంపే ఏర్పాటు చేయడం జరిగిందని కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి తెలిపారు. ఈ నోటీసు అందిన 10 రోజుల్లోగా కార్యకర్తలు, ఆయాలు విధుల్లోకి చేరి తగు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వాలన్నారు.

## ఉల్లాసంగా సాగుతున్న వాలీబాల్ పోటీలు



**వేగూరు(కోవూరు) జనవరి 11ప్రభాతవార్త** :కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గురువారం మండలస్థాయి వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నారు. మొత్తం మండలంలోని 16 సచివాలయాలకు సంబంధించిన గెలిచిన టీమ్‌లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఫిజికల్ డైరెక్టర్లు దేవిక, మధుసూదన్‌రావు, రమేష్, పీఈటీలు వెంకటసుబ్బమ్మ, తదితరులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ పోటీలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు తమవంతు కృషి చేస్తున్నారు. గురువారం జరిగిన ఈ వాలీబాల్ పోటీలలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్ పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

## సమ్మె విరమించిన సమగ్రశిక్ష ఉద్యోగులు



**కోవూరు, జనవరి 11ప్రభాతవార్త** : గత 24 రోజులుగా సమ్మెలో ఉన్న సమగ్రశిక్ష ఉద్యోగులు రాష్ట్ర జేఏసీతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడంతో సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మె విరమించి విధుల్లో గురువారం చేరారు. సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో ఎంఈవోలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఏకోపాధ్యాయులు సెలవుపై వెళ్లినపుడు పక్క పాఠశాల నుంచి ఉపాధ్యాయులను డిప్యుటేషన్ పంపించారు. దీంతో ఇద్దరు ఉన్న పాఠశాలలు ఈ సమ్మె రోజుల్లో ఏకోపాధ్యాయపాఠశాలలుగా మారాయి. సకాలంలో డేటా, బిల్లులు ఉన్నతాధికారులకు పంపించేందుకు ఉద్యోగులు లేకపోవడంతో పనులన్నీ ఆగిపోయాయి. మరో వైపు ఆడుదాం ఆంధ్రా, పాఠశాలల తనిఖీ, విద్యాదర్శిని విద్యార్థులకు పంపిణీ, తదితర కార్యక్రమాలు నత్తనడకన సాగాయి. కార్యాలయాన్ని సకాలంలో తెరవలేక పోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురయ్యారు. మొత్తంమీద సమగ్రశిక్ష ఉద్యోగులు విధుల్లో చేరడంపట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి



**కోవూరు, జనవరి 11ప్రభాతవార్త.** కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురు వారం గామ స్థాయిలో అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను పారదర్శకంగా తయారు చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలనా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, అన్నారు గ్రామస్థాయిలో ఈ ప్రణాళికలకు సంబంధించి సమావేశాలు ఏర్పాటు చేసి యుద్ధప్రాతిపదికన ఈ ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## గీతాంజలిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**కోవూరు, జనవరి 11ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళా శాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం అంతా సంక్రాంతి శోభతో నిండిపోయింది. బోగి మంటలు, సంక్రాంతి రంగవల్లులు, గాలిపటాలు, కళాశాల క్యాంపస్‌కు కొత్త అందాలను తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా మ్యూజికల్ ఛైర్స్, ఫ్యాషన్‌షో, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కశాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలపట్ల విద్యార్థుల్లో చైతన్యాన్ని కలిగించేందుకు ఈ సంబరాలు నిర్వహించామన్నారు. కళాశాల డైరెక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగలు గ్రామీణ వాతావరణాన్ని ప్రతిభింబిస్తాయన్నారు. ఈ పండుగలు అన్నదాతలకు చాలా ముఖ్యమన్నారు. కళశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే సందీప్ మాట్లాడుతూ తమ కళాశాలలో జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలు తమ బాల్యాన్ని నెమరువేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, విభాగాధిపతులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## చిరువ్యాపారులకు అండగా జగనన్న తోడు



ఆత్మకూరు,జనవరి11,ప్రభాతవార్త : చిరువ్యాపారులు తమ పెట్టుబడి నగదు కోసం గతలో అప్పులు చేసి రోజువారీగా చెల్లించుకుంటూ తమ కుటుంబాలను పోషించుకునే వారనిఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి వైఎస్ఖజగన్మోహన్‌రెడ్డి వారికి అండగా నిలిచేందుకు జగనన్న తోడు పథకాన్ని ఏర్పాటు చేశారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వరుసగా 4వ ఏడాది జగనన్న తోడు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందజేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 7విడతలు రుణాలు, వడ్డీని నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమచేశారని, గురువారం 8వ విడతగా 417.94కోట్లు రుణంతో కలిపి ఇప్పటి వరకు అందజేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 2247 మంది లబ్ధిదారులకు జగనన్నతోడు కింద రుణాలు అందజేశారు. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి వడ్డీని కూడా వారి ఖాతాల్లో జమచేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసే లక్ష్యంగా జగనన్న ప్రనభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు.

## ఆకట్టుకున్న అయోధ్య అక్షింతల ర్యాలీ



**కోవూరు, జనవరి 11ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణం నుంచి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మేళతాళాల నడుమ భక్తిశ్రద్ధలతో కోవూరు పురవీధుల్లో ఈ శోభాయాత్ర సాగింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలు , భక్తులు పాల్గొని ఈ అక్షింతలను ప్యాకెట్ రూపంలో ప్రతి ఇంటికి అందించేలా చర్యలు తీసుకున్నారు.

## జెనెక్స్ విజన్‌లో ఘనంగా ముందస్తు సంక్రాతి సంబరాలు



**నెల్లూరు,జనవరి11 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక ముత్తుకూరురోడ్డు లోని జెనెక్స్ పీజీ కళాశాలలో మందస్తు సంక్రాతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా జెనెక్స్ విద్యాసంస్థల డైరెక్టర్స్ ఎన్.వెంగళరెడ్డి,పి.కొండలరావులు పాల్గొని సంభరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ కళాశాలలో సం క్రాతి సంబరాలను 93.5 రెడ్‌ఎఫ్‌ఎమ్,ఆశీర్వాద్ మసాలా వారి సౌజన్యంతో జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. ప్రతిఏటా ఇటువంటి పండుగ ఉత్సవాలను జరుపుకోవటం ద్వారా తెలుగువారి ఆచారా, సాంప్రదాయాల విశిష్టత భావి తరాలకు తెలుస్తుందన్నారు. అలాగే కళాశాలల్లో పండుగలను జరపుకోవటం ద్వారా విద్యార్థుల్లో సోదర భావం పెంపొందుతుందని, భలమైన సమాజ స్థాపనకు ఇది ఉపకరిస్తుందన్నారు. అన్నీ మతాల,కులాల వారు సోదర భావంతో జీవించినప్పుడే భిన్నత్వంలో ఏకత్వానికి నిజమైన అర్థం అని తెలిపారు. కాగా నగరంలోని అనేక ప్రాంతాలనుండి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గులను వేసి వారి సత్తా చాటుకున్నారు. సంక్రాతి పండుగ విశిష్టతను చాటి చెప్పేందుకు ఏర్పాటుచేసిన హరిదాసుల గానాలు, గంగిరెద్దుల విన్యాసాలు, రంగవల్లులు, గొబ్బెమ్మతో కళాశాల ప్రాంగణంలో పండుగశోభ సంతరించుకుంది. కాగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎఫ్ఎమ్ ప్రతినిధులు బిఎంకె,ప్రశాంతి, ఏ,శ్రీధర్,ఆశీ ర్వాద్ మాసాలా సిబ్బంది ప్రదమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిని స్పాల్ జే.అనిల్‌కుమార్,పిజీ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసతేజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా వైఫల్యాలను గడపగడపకు వివరించండి



నెల్లూరు,జనవరి11 ప్రభాతవార్త-విద్య అధికార వైకాపా వైఫల్యాలను ప్రజలందరికి తెలిసేలా గడపగడపకు తిరిగి వివరించాలని జనసేన పార్టీ జిలా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లో పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ 54 డివిజన్స్,నగర కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. తమపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ గెలుపే లక్ష్యంగా పనిచేయ్యాలని సూచించారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనతో రాష్ట్రంలోని ప్రజలు నరకయాతర పడుతున్నారన్నారు. రాష్ట్రాబివృద్ధి కోసం ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషిచేయ్యాలని కోరారు. నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం తిరోగమనంలో ఉందన్నారు. సుమారు 20ఏళ్ల అభివృద్ధిలో వెనుకబడిపోయ్యామన్నారు. నిత్యవసర ధరలతోపాటూ బస్‌చార్జీలు, రిజిస్ట్రేషన్‌చార్జీలు, విద్యుత్‌చార్జీలు, ఆకాశానంటుతున్నాయని, కల్తీ మద్యంలో ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. దుర్మార్గపు పాలనను ప్రజలు తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నారని, కేవలం రానున్న 60 రోజుల్లో వైకాపా పతనం ఖాయమన్నారు. రానున్నది తెలుగుదేశం, జనసేనల ఉమ్మడి ప్రభుత్వమేనని, పార్టీ పొత్తుల్లో భాగంగా నెల్లూరు,నగరం,రూరల్‌లోని అభ్యర్థులను అత్యధిక మెజారిటో గెలుపొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరంలోని 54 డివిజన్స్‌ల నాయకులు, ఇన్‌చార్జ్లు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్ధపరుడు బీద రవిచంద్ర



**నెల్లూరు జనవరి 11, ప్రభాతవార్త-వైద్యం** నిస్వార్ధ సేవాతత్పరుడు, రాజకీయలలో దిట్ట, ఎలాంటి బేషజాలు లేని వ్యక్తి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు బీద రవిచంద్ర అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ కొనియాడారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, తిరుపతి పార్లమెంటు ఎస్సీ అధ్యక్షుడు శ్రీపతిబాబుల ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిధిగా షేక్ అబ్దుల్‌అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాక ముందే నుండే నాకు బీద తెలుసని, నాకు మంచి మిత్రుడని, స్వార్ధంలేని మనిషన్నాడు. ఆయనకు ఏ బాధ్యత ఇచ్చిన మనసా వాచా కర్మణా చేస్తాడని తెలిపారు. రవిచంద్ర అనుభవం, స్థిరత్వం కలిగిన వ్యక్తి రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి ఆయన ఒక పిల్లర్ లాంటివాడని, రాబోయే రోజుల్లో ఒక అద్భుతస్థితిలో ఆయన ఉండబోతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీపీ ఛైర్మన్ చెంచలబాబుయాదవ్, జిల్లా అధికార ప్రతినిధులు పఠాన్ సాబిర్‌ఖాన్, చెముకుల చైతన్య, మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబుయాదవ్, కులారి నాగేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు దొడ్డపనేని రాజానాయుడు, బొమ్మి సురేంద్ర, కప్పిర రేవతి, ఖాదర్‌బాష, మన్నెం పెంచలనాయుడు, నెల్లూరు మురళినాయుడు, నారా శ్రీనివాసులునాయుడు, శ్రీదేవి, మొయినుద్దీన్, నన్నేసాహెబ్, దుర్గంపాటి పద్మజ, గాలాజు శివాచారి, అబిదాసుల్తానా, మంగమ్మ, హరిబాబు, కొండూరు పాల్‌శెట్టి, మంగమ్మ కార్యకర్తలు, నాయకులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేతో జనసేన నేతల భేటీ



**నెల్లూరు జనవరి 11, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగర నియోజకవర్గ అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు గురువారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా తమపార్టీ తరప నుండి పూర్తిస్థాయిలో రాజకీయపరంగా తమ సహాయ సహకారాలు అందిస్తామని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి తెలిపారు. కాసేపు వారు రాజకీయాల గురించి పలు విషయాలను చర్చించుకున్నారు. ఈ భేటీలో వారితోపాటు టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఉన్నారు.

## ఆరోగ్య కేంద్రం అభివృద్ధిపై సమీక్ష



సైదాపురం, **జనవరి 11, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఎన్.శ్రీనివాసులు సాధారణ పరిశీలనలో భాగంగా గురువారం ఆరోగ్య కేంద్రం చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చేపట్టాల్సిన అభివృద్ధి, వసతులు అత్యవసరానికి కావాల్సిన మందులపై వైద్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, వైద్యులు జనార్ధన్, సిబ్బంది ఉన్నారు.

## ఓటు హక్కు విధానంపై అవగాహన



**సైదాపురం, జనవరి 11, ప్రభాతవార్త** మండల పరిధిలోని చాగణం, గులించర్ల, కృష్ణారెడ్డిపల్లి గ్రామాల్లో ఈవీఎం మిషన్‌లకు సంబందించి ఎన్నికల ఓటు హక్కు విధానంపై డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, సిబ్బంది ప్రజలకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఓటు వేసే విధానంపై అవగాహన తెలపడం జరిగిందని అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలపూడి సుబ్బారెడ్డి, వీఆర్వోలు హజరత్తయ్య, రఘు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నూతన కమిటీలు



**కావలి, జనవరి 11 ప్రభాతవార్త** మహాజన నేత మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కావలి మండల, పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల్ని ఎంపిక చేశారు. ఎంఎస్‌పి కావలి నియోజకవర్గ అధ్యక్షులు యేసురత్నం మాదిగ, ఉపాధ్యక్షులు కత్తి శివయ్య మాదిగల ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీర్ సూరిపాక ఉదయ్‌కృష్ణ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి చేవూరు కిరణ్ మాదిగ, ఎంఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడిపేరి కొండయ్య మాదిగ, ఎంఇఎఫ్ నాయకులు జయంత్, ఎంఎస్‌పి జిల్లా మహిళా అధ్యక్షురాలు గేరాజానకి మాలలు పాల్గొన్నారు. రానున్న రోజులలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.

**ఎమ్మార్పీఎస్ మండల కమిటీ...** ఎమ్మార్పీఎస్ కావలి మండల కమిటీ అధ్యక్షులుగా దేవరపల్లి వినోద్ మాదిగ, గౌరవాధ్యక్షులుగా బోయిన మనోహర్ మాదిగ, అధికార ప్రతినిధిగా మందా అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులుగా శెట్టిపల్లి సామేలు మాదిగ, ప్రచార కార్యదర్శిగా రావినూతల హజరత్ మాదిగ, కార్యదర్శిగా పేముల శివయ్య మాదిగలు ఎంపికయ్యారు.

**ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ...** ఈ కమిటీ అధ్యక్షులుగా మందా మహేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మందా రసూల్ మాదిగ, అధికార ప్రతినిధిగా రావినూతల అనిల్‌మాదిగలు ఎంపికయ్యారు.

ఎంఎస్‌పి మండల కమిటీ...ఈ కమిటీ అధ్యక్షులుగా కత్తి బుజ్జిబాబు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రావినూతల శివకోటయ్య మాదిగ, అధికార ప్రతినిధిగా సోము కొండయ్య మాదిగ, ప్రచార కార్యదర్శిగా నూనె సుధాకర్ మాదిగలు ఎంపికయ్యారు.

**ఎంఎస్‌పి పట్టణ కమిటీ...** ఈ కమిటీ అధ్యక్షులుగా చేవూరు వరప్రసాద్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బోయిన మాధవ మాదిగ, అధికార ప్రతినిధిగా చేవూరు క్రాంతికుమార్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా మందా మల్లికార్జున మాదిగలను ఎంపిక చేశారు.

## ఇన్‌పుట్ ఆవుట్‌లేట్ల తనిఖీ

**కొడవలూరు జనవరి 11 ప్రభాతవార్త** : కొడవలూరు మండలం కేంద్రంలో ఇన్‌పుట్ ఆవుట్‌లేట్లను ఇంటర్నల్ స్క్వాడ్, పొదలకూరు ఏడీఏ శివనాయక్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా అయన స్టాక్ సంబంధించిన రికార్డులను మరియు తూనిక యంత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ఎస్ లక్ష్మీ పాల్గొన్నారు.

## ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మేయర్,కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి11,ప్రభాతవార్త** స్థానిక చిల్డ్రన్స్ పార్కులో గురువారం ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఫోటో ఎగ్జిబిషన్‌ను నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి,కమిషనర్ వికాస్ మర్మత్‌లు సందర్శించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,ఎస్.ఈ.సంపత్‌కుమార్,ఈఈ సంజయ్,టిపిఆర్ఓ ప్రసాద్,ఇంజనీరింగ్ విభాగం అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు నివాసంలో రవిచంద్ర పుట్టినరోజు వేడుక



**నెల్లూరు జనవరి 11, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసంలో బాబు కేకును కట్ చేసి బీద రవిచంద్రకు తినిపించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని రవిచంద్రని ఆశీర్వదించారు.

## అవాస్త ప్రచారాలను నమ్మవద్ద.. రూరల్ నుంచి నేనే పోటీ చేస్తున్నా



**నెల్లూరు సిటీ, జనవరి11, ప్రభాతవార్త** తాను పార్టీ మారుతున్నానని చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని తనకు పార్టీ మారాల్సిన అవసరం లేదని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా 2024 ఎన్నికల్లో తానే పోటీ చేస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌లోని రూ.1.40 కోట్లతో నిర్మించనున్న వివిధ అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అత్యధికంగా పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్న ప్రాంతంలో గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్న సమయంలో కమ్యూనిటీ హాల్ అవసరం తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు అవసరమైన నిధులను మంజూరు చేశామన్నారు. కార్పొరేషన్ నుంచి రూ.10లక్షల ఎంపీ ల్యాండ్స్ నుంచి రూ.10 లక్షలు నిధులు మంజూరు రూ.20లక్షలతో 33వ డివిజన్‌లోని నేతాజీ నగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తాము ఎప్పటి నుంచో ఎంతో మంది ప్రజా ప్రతినిధులను అడిగినా కూడా పట్టించుకోని సమయంలో రూరల్ ఇన్‌ఛార్జీగా బాధ్యతలు తీసుకుని అభివృద్ధి చేస్తున్న ఎంపీ ఆదాలకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధిని ఆకాంక్షించే పేదల పక్షఫాతి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి 33వ డివిజన్ ప్రజలు అపూర్వ ఘన స్వాగతాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, కోఆప్షన్ సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్, డివిజన్ ఇన్‌ఛార్జీలు బెజవాడ మేఘనాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## యానాదులకు రాజకీయ ప్రాధాన్యక కల్పించిన వారికే మద్దతు



**జలదంకి, జనవరి11, ప్రభాతవార్త:** లక్షా ఎనభైవేలమంది యానాదుల ఓటర్లు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వుంటే స్వాతంత్రం సిద్ధించి ఏడు పదులు దాటుతున్నా నేటికి రాజకీయ ప్రాధాన్యత కల్పించక నిర్లక్షానికి గురికాబడుతున్నాం, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగ మాకు ఎం.ఎల్.సి,లేక ఎం ఎల్.ఎ స్తానాలు కేటాయించిన పార్టీలకే తమ మద్దతు వుంటుందని యానాదుల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెసి పెంచలయ్య స్పష్టం చేశారు.జలదంకి పంచాయతీ పరిదిలోని నెహ్రూనగర్,అప్పారావుసంఘం యానాది కాలనీలలో గురువారం యానాదులతో ముఖాముఖి కార్య క్రమం నిర్వహించారు.ఈసందర్భంగ పెంచలయ్య కాలనీలను సందర్శించి ప్రతి గడప తిరిగి తమ వారిని పలకరించారు.యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు.సమస్యలను గూర్చి వాకబుచేశారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు జిల్లాలో 1500 యానాది కాలనీలు వున్నాయి.పది నియోజక వర్గాలలో 4లక్షలమంది జనాబాకలిగివుండి ,1.80ఓటర్లు ఉన్నారని అన్నారు.అయితే తాము చేపట్టిన ముఖాముఖి కార్యక్రమంలో అనేక సమ స్యలు మాదృష్టికి వచ్చాయని తెలిపారు.ఇప్పటికి పూరిగుడెసెలలోనే నివాసముంటు మౌలిక వసతలు కరువై కునారిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్,గ్యాస్ వంటివి మావారి దరిచేరలేదని పెదవివిరిచారు.రేషన్ కార్డులు,ఆదార్ కార్డులుకూడా గగనమై వున్నాయని విచారంవ్యక్తంచేశారు.ఇలాంటి దుర్భర స్తితిలో ఇక ఉపేక్షించేదేలేదని తేల్చిచెప్పారు.ప్రత్యేక కార్పోరేషన్,రాజకీయ ప్రాదాన్యతలే చరణ్యమని కుండబద్దలుకొట్టారు.అందుకే కాలనీలను చుడుతున్నాం అందరి అభిప్రాయాలు తెలుసుకుంటున్నామని అన్నారు.జనాబాపరంగ మనకంటే తక్కువ వున్నసామాజిక వర్గాలకు అన్నివిదాల మేలుజరుగుతుంది మన కెప్పుడు అన్న నినాదమే వస్తుందని వివరించారు.కాబట్టి ప్రధాన పార్టీల భాద్యులారా నిర్ణయం మీదే మేమైతే స్పష్టమైన నినాదంతో ముందుకెళ్ళాలని తీర్మానించామని పెంచలయ్య వెల్లడించారు.అంతకుముందు నెహ్రూనగర్‌పొలిమేర్లలో అడుగుపెట్టిన యానదిసంఘ రాష్ట్రనేతకు కాలనీవాసులు తప్పెట్లు,బాణాసంచా పేలుళ్ళమధ్య పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు మహిళలు యువత జైయానాది,జైజైయానది,పెంచలయ్య నాయకత్వం వర్ధిల్లాలి వంటి నినాదాలతో హోరెత్తించారు.

## పేదప్రజల గుండెల్లో జగనన్నది సుస్థిరస్తానం



**జలదంకి, జనవరి11, ప్రభాతవార్త:** సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల గుండెల్లో సుస్తిర స్తానం సంపాదించుకున్నాడని ఉదయగిరి నియో జకవర్గ వై.సి.పి సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి పేర్కొన్నారు.జలదంకి మండలం గట్టుపల్లి పంచాయతీ పరిదిలోని చింతలపాళెంలో గురువారం గడప,గడపకు మనప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు.ముందుగ స్తానిక ఎస్.సి,ఎస్.టి కాలనీలలో ఆయన ఇంటింటికి తిరిగి పలకరించారు.సంక్షేమ పదకాలు అందుతున్నాయా అభివృద్ధి చెందారా అన్న పలకరింపుతో కలియ తిరిగారు,ముదుసలులను ప్రత్యేకంగ అక్కునచేర్చుకున్నారు.అవ్వా పెరిగిన పించన్ అందుకున్నావా ఆరోగ్యం ఎలావుంది అంటు ఆప్యాయత కనపరచారు.దీంతో వారు నాయనామాట ఇచ్చిన ప్రకారం మూడువేలు అందించాడు ఆబాబేమాకు అండ అంటు బదులిచ్చారు.దీంతో మేకపాటి రెట్టించిన ఉత్సాహంతో ముందుకు కదిలారు.ఆడ,మగ,యువత పెద్దసంఖ్యలో హాజరై ఆయనను అనుసరించారు.సిమెంటురోడ్లు వేయించాలని కోరారు.తప్పకుండ వేయిస్తా మని ఆయన హామీఇచ్చారు.అభివృద్ధి ప్రధాత మన ముఖ్యమంత్రికే మరోమారు మద్దతుగ నిలవాలని పిలుపునిచ్చారు.అందరి జీవితాలలోవెలుగులు నిండాలంటే ఈసారికూడా ఆయనే ముఖ్యమంత్రిగ వుండాల్సిన అవసరం వుందన్నారు.దీంతో స్పందించిన వారు తప్పకుండఆయనకే మద్దతని స్పష్టంచేశారు.అనంతరం ప్రధాన గ్రామంలో కార్యక్రమం కొనసాగించారు.ఈకార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,సర్పంచ్ కాకాని ప్రశాంతి,సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి,మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ,,రావి ప్రసాద్‌నాయుడు,ఎస్.వి శేషారెడ్డి,గట్టుపల్లి నాయకులు గుమ్మలంపాటి సుబ్బారావు,పులిమి బాబుల్‌రెడ్డికళ్యాణ్,కాకాని మహదేవ,జనార్ధన్,వై.సి.పి జిల్లా ప్రచార ప్రధాన కార్యదర్శి అంకెనపల్లి నరసింహారెడ్డి,ఎగ్జిక్యూటివ్ సభ్యుడు జయసింహారెడ్డి ఎంపిడిఓ శింగయ్య,తహసిల్‌దార్ రమణయ్య,అన్నిశాఖల అదికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

### విధుల్లో చేరిన కార్మికులు కమిషనర్‌తో కార్మికుల నేతల చర్చలు సఫలం



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి11,ప్రభాతవార్త** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్(సీఐటీయు) ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెను మంత్రి వర్గం ఇచ్చిన హామీ మేరకు సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి ఒక కమిటీ వేసి త్వరలోనే కార్మికులకు న్యాయం చేస్తారని,ఆ దిశగా ప్రభుత్వ ఉత్తర్వులు ఇస్తారని హామీ మేరకు మా రాష్ట్ర నాయకత్వం ఆదేశాలతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు కార్మికుల నేతలు బాహాటంగా వెల్లడించారు.గురువారం ఉదయం నుండి అన్ని విభాగాల కార్మికులు విధుల్లో చేరారు.నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్‌తో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయనినాయకులు తెలియజేశారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.అలాగే కక్ష సాధింపుల చర్యలు ఉండవని ఈ సందర్భంగా కమిషనర్ వెల్లడించారని కార్మిక నేతలు వెల్లడించారు.అనంతరం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటియు) గౌరవ నగర అధ్యక్షుల కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ సమ్మె పోరాటంలో సహకరించిన ప్రజలు,ప్రజా సంఘాలు,రాజకీయ పక్షాలకు,మున్సిపల్ ఆర్మికుల సమ్మె పోరాటంలో కార్మికుల పక్షాన నిలబడి,అనుక్షణం ఎప్పటికప్పుడు పోరాటాన్ని, కార్మికుల బాధలను,ప్రజలకు తెలిసే విధంగా వార్తలను ప్రచురిస్తూ,ప్రచారం చేసిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియం నేతలు పెంచల నరసయ్య,కుమార్,అల్లాడి గోపాల్, కార్మికులు పాల్గొన్నారు.